మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 5 జూలై 2024 పేజీలు 8


## మహబూబ్‌నగర్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

- కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అభివృద్ధి సాధ్యం
- బిజెపి సన్మాన సభలో ఎంపి డికె అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలకు అధితంగా కలిసి పనిచేద్దాం అని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఎంపిగా గెలిచిన తర్వాత తొలిసారి గురువారం మహబూబ్‌నగర్‌కు వచ్చిన డికె అరుణకు బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అప్పన్నపల్లి నుండి భూత్పూర్ రోడ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నపూర్ణ గార్డెన్‌లో డికె అరుణకు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. గజమాలతో ఆమెను సత్కరించారు. బాణాసంచ పెలుస్తు సంబరాలు చేసుకున్నారు. తన గెలుపునకు కృషి చేసిన బిజెపి కార్యకర్తలకు, పట్టణ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఋణపడి ఉంటాను అని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థాయిని మరిచి తన ఓటమికి కుట్రలు పన్నారు అని విమర్శించారు. సోషల్ మీడియా వేదికగా తనను దెబ్బతీసేందుకు ప్రయత్నించారు అన్నారు. నా గెలుపులో



ఇసుకరీచ్‌లను కమిటీ సభ్యులు మరోసారి సందర్శించి

## సరైన నివేదిక ఇవ్వాలి

- మరో రెండు రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహిస్తా
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి అధికా రుల కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అవసరాలకై గతంలో గుర్తించిన ఇసుక రీచ్ లను పునః సందర్శించి పూర్తిస్థాయి నివేదికలను అందజేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న రీచ్‌ల లోటుపాట్లు తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రానున్న రెండు రోజుల్లో మరోసారి సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల శాఖకు సంబంధించి జరగవలసిన పనులకు ఇసుక కేటాయింపు చేయడం కొరకు ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు. నీటిపారుదల శాఖ మరమ్మతులకు సంబంధించి కావాల్సిన ఇసుక అందుబాటులో ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో మైన్స్ ఏడి రవీందర్, జిల్లా భూ గర్భ జల అధికారిని రమాదేవి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళి, డిపిఓ కృష్ణ, టీఎస్‌ఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి రావద్దు...



- మిన్నంటిన కాంగ్రెస్ కార్యకర్తల నిరసనలు
- సెల్ టవర్ ఎక్కిన సరిత అభిమాని



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారన్న ప్రచారంతో నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలు మిన్నంటాయి. కాంగ్రెస్ కార్యకర్తలు, సరితా తిరుపతయ్య అభిమానులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాకను తీవ్రంగా ఖండిస్తున్నారు. గురువారం గద్వాల పట్టణంలోని లింగం బాగ్ కాలనీ లోని సెల్ టవర్ ఎక్కి సరితా తిరుపతయ్య అభిమాని ప్రసాద్ నిరసన చేపట్టారు. సెల్ టవర్ వద్దనే కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున మోహరించి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. అలాగే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రాకను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ కార్యకర్త ధర్నా సందర్భంగా గద్వాల పట్టణంలో పురుగుల మందు తాగే ప్రయత్నం చేయడంతో పక్కనే ఉన్న కార్యకర్తలు నిలువరించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా దిష్టి బొమ్మలు దగ్ధం,

చౌక ధర దుకాణాల్లో

## తూకాల్లో మోసం





**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో ప్రభుత్వాలు పేద ప్రజలకు ఉచితంగా జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం ద్వారా సరఫరా చేస్తున్న బియ్యాన్ని రేషన్ షాప్ డీలర్లు దర్జాగా తూకా ల్లో మోసం చేస్తున్న సంబంధిత జిల్లా అధికారులు మరియు మండల అధికారులు పట్టించుకోవడం లేదు. తూకం చేసే కాంటపై కాళీ బియ్యం సంచి తో పాటు లబ్ధిదారులకు చేరవలసిన బియ్యం సంచి పెట్టి ప్రజలకు సరపర చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇదివరకు ఎన్నోసార్లు లబ్ధిదారులు డీలర్ నాగరాజు కు చెప్పగా మాకు కూడా బియ్యం 50 కేజీల కంటే తక్కువగా రావడం ద్వారా మేము ఈ విధంగా చేస్తున్నామని గ్రామస్తులకు సమాధానం చెప్పాడు. ఇట్టి మోసలపై పౌర సరఫరా శాఖ అధికారులు నిర్లక్ష్యం వలన బీద ప్రజలు నష్టపో తున్నారు. మండల కేంద్రంలో ప్రతి గ్రామ గ్రామంలో డీలర్ దగ్గర మోసాలు జరుగుతున్న మండల అధికారులు రేషన్ షాప్ పై కన్నీటి సూడడం లేదు అని అధికారులు నిర్లక్ష్యంగా ఉంటున్నారని గ్రామ ప్రజలు అధికారుల తిరుపట్ల నిరసన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు రేషన్ షాప్‌లపై నిఘ పెట్టవలసినఅవసరం ఉందని గ్రామప్రజలువిజ్ఞప్తి చేశారు.

## రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తా

### : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** రైతుల అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వము నియమించిన రైతు భరోసా కమిటీకి నివేదిస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో గురువారం సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు భరోసా అమలుపై రైతులతో జరిగినచర్చ కార్యక్రమంలోఅచ్చంపేట ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ చర్చా కార్యక్రమంలో మండల పరిధిలోని రైతులు ప్రజాప్రతినిధులు నాయకులు తమ అభిప్రాయాలను సమావేశంలో వెలుబుచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. అనంతరం జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంత వాసి కావడంతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధికి నోచుకోనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్మయి ఎంపీడీవో విజయభాస్కర్ మాజీ ఎంపీపీ బీమమ్మ లాలు యాదవ్ మాజీ వైస్ ఎంపీపీ సంధ్య నర్సింహారెడ్డి డిసిఓ రఘునాథరావు ఏవో తనూజ సింగిల్ విండో వైస్ చైర్మన్ బాలస్వామి సింగల్ విండో డైరెక్టర్లు సీఈఓ విష్ణుమూర్తి వివిధ శాఖల అధికారులు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి - కలెక్టర్

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** ధరణి పోర్టల్‌లో భూసమస్యలపై పెండింగ్ దరఖాస్తులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి తహశీల్దార్ లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి మండలంల వారీగా పెండింగ్ దరఖాస్తులు పై సమీక్షించారు. గత నెల 29 న సి.సి.ఎల్. ఏ నవీన్ మిట్టల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించిన అనంతరం గత నెల 29 నుండి ఈ రోజు వరకు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో నున్నవి తహశీల్దార్‌లతో సమీక్షించారు. సి.సి.ఎల్. ఏ ప్రతిరోజు మానిటర్ చేస్తున్నందున దరఖాస్తులు పరిశీలన చేసి ఆప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. మీ సేవ పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,అర్.డి.ఓ నవీన్ పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

(మొదటిపేజీ తరువాయి)



గద్వాల ప్రజలు నాయకుల కృషి ఉందన్నారు. ఎంపిగా పోటీచేయాలని ఉద్దేశ్యంతో గద్వాల నుండి పోటీ చేయలేదు అన్నారు. రాజకీయాల్లో అడుగడుగునా కుట్రలే ఉంటాయి అని ఆమె విచారం వ్యక్తం చేసింది అన్నారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి కోసం కలిసి రావాలని ఇక్కడి ప్రజా ప్రతినిధులను కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను వేదిస్తే సహించము అని హెచ్చరించారు. అదే విధంగా పార్టీ మారాలని వేధిస్తే ఊరుకోను అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం సచివాలయం ఏర్పాటు చేస్తాము అన్నారు. పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడిన తీరు బాగాలేదు అన్నారు. దేశంలో ఏమర్జెన్సీ విధించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. ఎన్నికల సమయంలో రిజర్వేషన్లు తీసివేస్తాము అని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేశారు అని డికె అరుణ మండిపడ్డారు.

## ఐటీఐ కోర్సులలో ప్రవేశాలకు రెండో విడత దరఖాస్తుల ఆహ్వానం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కాలేజీల్లో 2024%-%25, 2025 - 26 విద్యా సంవత్సరంలో ఎన్సివిటి ప్యాట్రన్ క్రింద ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ కోర్సులలో మిగిలిఉన్న సీట్స్ లో ప్రవేశాలకు రెండవ విడత దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ ఎస్.వి.వి సత్యనారాయణ ఒకప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో అడ్మిషన్ కొరకు అందుబాటులో ఉన్నట్రేడ్స్ వివరాలు ఎలేక్ట్రిషియాన్, ఫిట్టర, డ్రాఫ్స్ మెన్ సివిల్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ రెండు సంవత్సరాల కోర్సులు, డిజిల్ మెకానిక్, కోప (కోపా) సంవత్సరం కోర్స్ లు గలవాని, తేది 01.08.2024 నాటికి 14-సంవత్సరాలు నిండి, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ఈనెల 4వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఐటిఐ తెలంగాణ అనే వెబ్సైటు లో 100 రూపాయలు దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని అయన తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు అప్లికేషన్ తిరస్కరణకు గురి కాకుండా క్రింద తెలిపిన విధంగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ ప్రయోజనాలు, ట్రైనీ వెరిఫికేషన్ కొరకు విద్యార్థులు తప్పని సరిగా తమ సొంత మొబైల్ ఫోన్ నెంబరు, ఈమెయిల్ ఐడి మరియు ఆధార్ కార్డు మాత్రమే ఉపయోగించాలి. ఆన్లైన్లో అప్లోడ్ చేసేటప్పుడు తప్పనిసరిగా ఎస్.ఎస్. సి మేమో. 1 నుండి 10వ తరగతి వరకు చదివిన బోనఫైడ్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్స్ అన్నీ ఒరిజినల్ ఉండేలా చూసుకోవాలని తెలిపారు. 2024లో 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు మాత్రం స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సంతకం చేసిన షార్ట్ మెమో మాత్రమే అప్లోడ్ చేయాలని అదనపు సమాచారం కోసం9 110523925, 9885249516 నంబర్లను సంప్రదించాలన్నారు.

## కాంగ్రేస్ లోకి రావద్దు..

(మొదటిపేజీ తరువాయి)

ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేశారు. ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలోకి అధిష్టానం తీసుకుంటే ఆత్మహత్య చేసుకుంటామని కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలోకి మారేందుకు అన్నిరకాలుగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని తెలుస్తుంది. ఇంతలోనే నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వ్యతిరేకిస్తు ఉద్రిక్త వాతావరణం నెలకొల్పడం చర్చనీయాంశముగా మారింది.

## మండల ప్రత్యేక అధికారిగా ఆర్డీవో శ్రీను నాయక్ నియామకం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా ఆర్డీవో శ్రీను నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారిని నియమించినట్లు ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు, ఆనంతరం ప్రత్యేక అధికారి శ్రీను నాయక్ ను ఎంపీడీవో వెంకట్రాములు, ఎంపీ ఓ దేవేందర్, సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రజా సేవకు పదవులతో పనిలేదు - ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి ప్రజలకు సేవ చేసేందుకు పదవుల తో పనిలేదని నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారా నికి కృషి చేసినప్పుడు నాయకుడిగా గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల సమావేశపు హాలులో ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎంపీటీసీ, జెడ్పిటిసి పదవి విరమణ ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు పాల్గొని మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించడంలో ఎంపీటీసీలు చేసిన సేవ గొప్పదని భవిష్యత్తులో మరిన్ని ప్రజా సంబంధమైన కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని అందుకు పదవులతో పనిలేదని నిస్వార్థంగా సేవ చేస్తే పదవులు అవే వస్తాయని అన్నారు అనంతరం పదవి విరమణ పొందుతున్న ఎంపీపీ కొమ్ము మధు, వైస్ ఎంపీపీ విజయనిర్మల, జెడ్పిటిసి సుమిత్ర , ఎంపీటీసీలను వారు అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు, వైస్ ఎంపీపీ విజయనిర్మల, జెడ్పిటిసి సుమిత్ర, ఎంపీడీవో కృష్ణయ్య, తాసిల్దార్ పాండు నాయక్ ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక అధికారులు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని కాంగ్రెస్ లోకి చేర్చుకోరాదని

### - గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు డి.ఆర్.శ్రీధర్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకో రాదని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు డి.ఆర్.శ్రీధర్,జాంపల్లి వేంకటేశ్వర రెడ్డి, సీసాల వెంకట్ రెడ్డి, కుర్వ శ్రీనివాసులు, చింతరేవుల సురేష్ తదితర కాంగ్రెస్ నాయకులుఉన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీను వీడి కాంగ్రెస్ పార్టీలోకి మారుతున్నారన్న ప్రచారంతో మరోసారి గద్వాల రాజకీయాలు వేడెక్కాయి.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి కృష్ణ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి జడ్పీ చైర్మన్ సరితా తిరుపతయ్య పోటీ చేసి 7036 స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ముందు నుంచి ఆధిపత్య పోరుగద్వాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సరితా తిరుపతయ్య, బండ్ల కృష్ణ మోహన రెడ్డి మధ్యన ముందు నుంచి ఆధిపత్య పోరు నడుస్తుంది. జెడ్పీ ఛైర్పర్సన్ గా ఉన్న సరితా తిరుపతయ్యకు ఎమ్మెల్యేగా ఉన్న బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లకు రాజకీయంగా గ్యాప్ ఉన్నది. జడ్పీ సమావేశాలకు ఎమ్మెల్యే దూరంగా ఉండడం తన జెడ్పీటీసీలను జెడ్పీ సమావేశాలకు హాజరు కాకుండా చేశారని సరితా తిరుపతయ్య వర్గం గతంలో ఆరోపించారు. ఎమ్మెల్యే ఎన్నికల కొన్ని నెలల ముందు సరితా తిరుపతయ్య బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే ఎన్నికకు పోటీ చేసేందుకు అధిష్టానం అవకాశం ఇవ్వకపోవడంతో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణ మోహన్ రెడ్డి, సరితా తిరుపతయ్య మధ్యన పోటీ హెూరాహెూరీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో స్వల్ప ఓట్ల మెజారిటీతో కృష్ణ మోహన్ రెడ్డి గెలుపొందారు. అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడంతో గద్వాల నియోజకవర్గంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సరితా తిరుపతయ్య మాటే చెల్లుబాటు అవుతూ వస్తుంది. నియోజకవర్గంలో పోలీస్ వ్యవస్థ దాదాపు ఆమె కనుసన్నల్లో వుండే అధికారులను వచ్చారని ప్రచారం నడుస్తుంది. గద్వాల ఎమ్మెల్యే ను కాంగ్రెస్ పార్టీలో చేసుకోరాదని నిరసనగా మండల కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి విన్నవించేది ఒక్కటే గద్వాల్ లో కాంగ్రెస్ ఓడిపోవడానికి కారణం రెండు బంగ్లాలే అటువంటి నాయకులను మన పార్టీలో చేర్చుకుంటే మన పార్టీకి ఎంతో చెడ్డ పేరు వస్తుంది. కావున ఇలాంటి వారిని చేర్చుకోవద్దని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి మరియు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకు ధరూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తల తరపున చేతిలో ఎత్తి నమస్కరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల వివిధ గ్రామాల మాజీ సర్పంచులు చిన్నపాడు ఆంజనేయులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జాంపల్లీ వెంకట్రామి రెడ్డి, పోస్ట్. వెంకటన్న, పరుషరాము, లాజర్ దేవన్న, గోసి గోవింద్, రాములు, నాగరాజు కుండ సత్యం, మరియు మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూపల్లి పాఠశాలను సందర్శించిన విదేశి మహిళ



**చారకొండ: మేజర్ న్యూస్ :** అలస్కా స్టేట్ (యూఎస్ఏ)కు చెందిన మహిళ నైనా ఇండియాలో ఇటివల పర్యటిస్తున్నారు. అందులో భాగంగా రెడ్ క్రాస్ సోసైటి రాష్ట్ర కార్యదర్శి విమాలదేవి ఆధ్వర్యంలో మండలంలోని జూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠాలను గురువారం సందర్శించారు. గ్రామాల్లో వాతవరణం, పాఠశాలలో విద్యభోదనపై, విద్యార్థుల స్థితి గతులపై వివరాలను విదేశిరాలు నైనా తెలుగులో మాట్లాడారు. హైదరాబాద్ లో సెంట్రల్ యూనివర్సిటిలో పోస్టు గ్రాడుయెట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని విషయాలను విద్యార్థులతో చర్చించారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ సోసైటి విమాలదేవి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నైపుణ్యంతో ఆంగ్ల విద్యను పెంపొందించుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. విదేశి మహిళ నైనా, విమాలదేవిలను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సోసైటి మండల కార్యదర్శి నాయిని పరంజ్యోతి, ప్రధానో పాధ్యాయులు ఝాన్సీరాని, ఉపాధ్యాయులు ఆమరేందర్, నారయణ, విజయలక్ష్మి, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## దామరగిద్ద ఎస్ఐగా భాధ్యతలు తీసుకున్న రాజు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద నూతన ఎస్ఐగా పి.రాజు గురువారం బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇతను ఇంతకుముందు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ బి ఎస్ ఐ గా విధులు నిర్వర్తించి బదిలీపై దామరగిద్ద కు రావడం జరిగింది. ఇంతకుముందు ఎస్ ఐ గా విధులు నిర్వర్తించిన ఎస్ ఐ వసంత నారాయణపేట విఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై పి .రాజు మాట్లాడుతూ... దామరగిద్ద మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు మండల ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.

## త్రిబుల్ ఐటీ బాసర లో సీటు సంపాదించిన బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినీలు

**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల నందు చదువుకున్న ఈ నందిని మరియు కళ్యాణిలు త్రిబుల్ ఐటీ బాసరలో ప్రధానోపాధ్యాయులు శెట్టి రమేష్ తెలిపారు. వీరి చదువులకై ప్రోత్సహించిన ఉపాధ్యాయులని అభినందించారు.

## సీజినల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్



**నగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** నేడు జిల్లా కలక్టరేట్ ప్రాంగణంలో ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం లో ల్యాబ్ టెక్నీషియన్లతో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ తదితర వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరికి అవగహన కలిగి ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహణలో ల్యాబ్ టెక్నీషియన్ల పాత్ర కీలకమని అనుమానిత లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు చేయించి, వ్యాధులు ప్రబలకుండా చూడాలని సూచించారు. జిల్లా మలేరియా అధికారి డా. రాజశేఖర్, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్, శ్రీనివాసులు, మాస్ మీడియా అధికారి నర్సింహ, జిల్లాలోని అన్ని ప్రాథమిక అరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో విద్యా సంస్థల బంధు విజయవంతం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఎన్ ఎస్యుఐ జాతీయ కమిటీల పిలుపు మేరకు గురువారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన విద్యాసంస్థల బందు విజయవంతమైంది. దేశవ్యాప్తంగా మెడికల్ విద్యార్థులకు నిర్వహించే ప్రవేశపరీక్షలో అవకతవకలు జరగడంపై కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు, ఎన్టిఏ ను రద్దు చేయాలని, నీట్ కౌన్సిలింగ్ వెంటనే ఆపేయాలన్నారు, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర రాష్ట్ర విద్యా సంస్థల్లో సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సంతోష్, శ్రీను, ప్రశాంత్, పరశురాములు, శేఖర్, లక్పతి, తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుడికి వీల్ చైర్ అందించిన మాజీ సర్పంచ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన కర్నాటి కాశగౌడ్ కుమారుడు కుషాల్ కుమార్ గౌడ్ కు అంగవైకల్యం ఉంది. గురువారం గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు కుశాల్ కు 10 వేల విలువ గల వీల్ చైర్ ను అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మాట్లాడుతూ కుశాల్ అంగవైకల్యంతో నడవలేని స్థితిలో ఉండడంతో తన వంతుగా సహకారం అందించాలనే ఉద్దేశంతో వీల్ చైర్ అందజేసినట్లు తెలిపారు, గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వాళ్ళ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, హనుమాన్ దేవాలయం గ్రామ కమిటీ చైర్మెన్ కొమ్మ గోని రవిగౌడ్, వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముచ్చర్ల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఎముక రవి, పాండు రంగా రెడ్డి, షావుకారి మల్లయ్య, రంగా రెడ్డి, నాప రామకృష్ణ, సుల్తాన్, బాలరాజు, నరసింహ, సత్యనారాయణ, రాము, శ్రీను, పవన్, సత్తెల్, గోపాల్, శ్రీశైలం,పర్శరాములు, వెంకటయ్య, శివ, కోటయ్య, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## రైతులు తమ సాగు చేసిన పంటలను నమోదు చేసుకోవాలి



**వెల్దండ :** రైతులు ఖరీఫ్ సీజన్లో వారి వారి వ్యవసాయ పొలాలలో వారు సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులకు చెప్పి నమోదు చేసుకోవాలని పెద్దాపూర్ గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారి గణేష్ సూచించారు గురువారం మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్ రైతులు సాగుచేసిన పంటల నమోదు ప్రక్రియ ప్రారంభించారు. పెద్దాపూర్ క్లస్టర్ పరిధిలో గల రైతులు పంటల నమోదు చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. రైతుల పట్టా పాస్ బుక్ లోని సర్వే నంబర్ల వారిగా సర్వే నిర్వహించడం జరుగుతుందనీ ప్రతి రైతు సర్వేకు సహకరించాలని కోరారు. ఇందులో ప్రతి రైతు ఆయా సర్వే నంబర్ లో గల సాగు చేస్తున్న పంటలను తప్పక నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

## నీట్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలి : ఎన్ఎస్యుఐ నాయకులు సాయి యాదవ్, వినోద్ డిమాండ్



**లింగాల, మేజర్న్యూస్:** నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల జీవితాలతో చెల గాటమాడుతున్న ఎన్టీఏను రద్దు చేయాలని, నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సాయి యాదవ్, ధారారం వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల బాధ్యులపై చర్యలు తీసుకోని, పరీక్షను రద్దు చేయాలని ఎన్ఎస్యుఐ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం లింగాలలో విద్యాసంస్థల బంధు విజయవంతమైంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ నిర్వహణపై అనేక అనుమానాలు తలెత్తగా వాటిని నివృత్తి చేయకుండా ఎన్టీఏ ఏకపక్షంగా వ్యవహరిస్తు, నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, పేపర్ అమ్ముకోవడం పై కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం దారుణమన్నారు.24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆడుకుంటుందన్నారు.ఈ నెల 6 వ తేదీ నీట్ కౌన్సిలింగ్ జరిపే నిర్ణయన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షల పై నమ్మకం లేకుండా పోతుందని అన్నారు. 24లక్షల మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే అనేక తరహాలో నిరసన వ్యక్తం చేసినట్లు గుర్తు చేశారు. కొత్త చట్టాలను తీసుకుని రావడం కాదు వాటిని సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు కావేటి తరుణ్, హరితేజ గౌడ్, తగిలి మల్లేష్, సన్నాయిల రాజేష్, కొన్సాటి వెంకటేష్,హీక్కింకారి మధు, రమేష్ రాథోడ్, ఆంగోత్ ఆదర్శ్, పదిర శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు సంవత్సరాల చోరీ కేసును చేదించిన బాలానగర్ పోలీసులు

### - దొంగను కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తిరుపాజీ వెల్లడి



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలానగర్ గ్రామ రైల్వే స్టేషన్ రోడ్డులో గల కటికే మల్లేకేడీ రవీందర్ ఇంట్లో సెప్టెంబర్ మూడవ తేదీ 2018లో జరిగిన చోరీ కేసును చేదించినట్లు బాలనగర్ ఎస్ఐ తిరుపతి మీడియాకు వెల్లడించారు. గురువారం ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఫరూక్ నగర్ మండలం చింతగూడెం గ్రామానికి చెందిన మల్లె కేడి రవీందర్ సొంత గ్రామం చింతగూడెంకు ఆగస్టు 25వ 2018వ తేదీన తాళం వేసి వెళ్లగా బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామ పరిధిలోని మామిడి గుట్ట తండాకు చెందిన వీస్లావత్ శరత్ ఇంటి తాళం విరగొట్టి.. బీరువాలో ఉన్న తులం బంగారు బుట్టలు, 30 తులాలు మూడు జతల వెండి కాళ్ళ గొలుసులు, పది తులాల వెండి చెడాలు, ఆరువేల రూపాయలు దొంగలించడం జరిగిందని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడిందని వెల్లడించారు. గురువారం టీజీపి ఎస్పీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు చెక్ పోస్ట్ ను ఎస్ఐ తిరుపాజి ఆధ్వర్యంలో సిబ్బందితో తనిఖీలు చేస్తుండగా... తుఫాన్ వాహనంలో నుండి పోలీస్ వారిని చూసి పారిపోతుండగా కూలి పని చేసుకునే వీస్లావత్ శరత్ ను పట్టుకొని విచారించగా తాను 2018లో ఈ దొంగతనానికి పాల్పడినట్లు నేరం ఒప్పుకున్నారని ? గతంలో కూడా మైనర్ బాలికను వివాహం చేసుకున్న కేసు ఇతనిపై ఉందని తెలిపారు. చోరికి పాల్పడిన శరత్ ను జడ్చర్ల కోర్టులో హాజరు పరచడం జరిగిందని ఎస్ఐ వెల్లడించారు. ఎన్ని సంవత్సరాలు అయిన దొంగతనం కేసును చేదిస్తామని ఈ కేసు ఒక ఉదాహరణ అని ఎస్ఐ తిరుపాజి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేసును చేదించిన హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ప్రకాష్, రమణ, కానిస్టేబుల్ అక్బర్, దేవేందర్ రెడ్డి, శివ, సిబ్బందిని ఎస్ఐ అభినందించారు.

## 6 నుండి ఎప్ సెట్ ధ్రువపత్రాల పరిశీలన : ఎప్సెట్ జిల్లా కో. ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. విద్యా రాణి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీకి సంబంధించిన ఎప్ సెట్ కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా ఆన్ లైన్ లో స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 6 వ తేది శనివారం నుండి 8 వ తేది సోమవారం వరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరుగుతుందని ఎప్ సెట్ జిల్లా కోఆర్డినేటర్ పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. విద్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ స్లాట్ బుకింగ్ లో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు పాలెం లోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఆండ్ సైన్స్ కళాశాల కేంద్రాన్ని ఎంచుకున్న విద్యార్థులు తమ విద్యార్హతలు గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు రెండు సెట్లు జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కు హాజరయ్యే విద్యార్థులు ఎప్ సెట్ ర్యాంకు కార్డు,ఎప్ సెట్ హాల్ టికెట్, ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ లేదా సమాన విద్యార్హత గల సర్టిఫికెట్, నాల్గవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బోనోఫైడ్ సర్టిఫికెట్స్, టీసీ, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, స్థానిక ధ్రువీకరణ పత్రం, ఇ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ లను తీసుకుని స్లాట్ బుకింగ్ లో ఇచ్చిన తేదీ, సమయం ప్రకారం ఎప్ సెట్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు.

## స్వామి వివేకనంద కళాశాలలో ప్రాంగణ ఎంపికలు




**మహబూబ్నగర్ మేజర్న్యూస్:** స్వామి వివేకానంద కళాశాలలో నేడు "మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్" వారి ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. మెగా జాబ్ డ్రైవ్-24 అనే ఈ కార్యక్రమాన్ని అనుసరించి కళాశాలలో ఈ ప్రోగ్రాంను నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ కళాశాల నుంచి విద్యార్థులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా 10 వివిధ రకాల కంపెనీలు వారి ఎచ్ ఆర్ .ఎంపిక ప్రక్రియ నిర్వహించారు .ఈ ప్రక్రియలో 250 మంది పైగా ఔత్సాహిక విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 79 మంది విద్యార్థులు ఎంపిక జరగడం కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తపరిచారు. ఎంపికైన విద్యార్థులకు త్వరలోనే వారిని హైదరాబాద్ లో పోస్టులకు అనుగుణంగా వారికి నియామకాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ కె. కుమారస్వామి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్య తో పాటు బంగారు భవిష్యత్తుకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కళాశాల ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంపికైన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ కె.ఫణి ప్రసాద్ రావు అభినందించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కుమారస్వామి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, అధ్యాపకులు వివిధ కంపెనీల హెచ్ఆర్లు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము




**పానగల్ (మేజర్ న్యూస్ ):-** గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిఐటియు వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం మండలంలోని గ్రామాల పంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాటు సిపిఎం మండల కార్యదర్శి బాల్యా నాయక్ లు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ కు సంబంధించిన ప్రత్యేక నిధులనుంచైనా వెంటనే వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు, గ్రామ పంచాయతీ కార్మికులలో అర్హులైన వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని, సబ్బులు, నూనెలు, యూనిఫామ్, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలని కోరారు, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు, కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ ఎల్లయ్య, రంగస్వామి, సురేష్, బాలస్వామి, మద్దిలేటి, ఆది అర్జునయ్య, ఆది చంద్రశేఖర్, నాగన్న, వెంకటయ్య, నాగేంద్రం, భాగ్యమ్మ, రాములమ్మ, దేవమ్మ, చిట్టెమ్మ శాంతమ్మ. కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిటిసిలకు వీడ్కోలు



**బిజినేపల్లి మేజర్ న్యూస్ :** పదవులు శాశ్వతం కాదు ప్రజాసేవే శాశ్వతం అని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో గురువారం ఎంపీటీసీ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించి మాట్లాడారు. ప్రజా క్షేత్రంలో రాజకీయ నాయకుడిగా పదవులు రావడం పోవడం సహజమని ప్రజా సమస్యల పట్ల అనునిత్యం నిబద్ధత పనిచేసి పేదలకు న్యాయం చేసిన మన్న తృప్తి సంతోషాన్ని ఇస్తుందన్నారు. ఐదేళ్ల పదవీకాలంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని మండల అభివృద్ధికి కృషి చేసినట్లు ఆయన అన్నారు. అనంతరం అధికారులు ఎంపీపీ వైస్ ఎంపీపీ 19 మంది ఎంపీటీసీ సభ్యులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రమాదేవి, ఎంపీడీవో కతాలప్ప, ఎంపీఓ రాముల నాయక్, వైస్ ఎంపీపీ చిన్నారెడ్డి ఎంపీటీసీలు సుహాసన్ రెడ్డి, ఆంజనేయులు, బత్తిని తిరుపతిరెడ్డి, రాధా తిరుపతిరెడ్డి, సోములమ్మ, రఘుమా రెడ్డి, చీర్ణం బాలస్వామి, నాగమ్మ మల్లేష్, ఈర్ల సరోజమ్మ, వేముల తిరుపతయ్య, చంద్రలేఖ, శ్రీశైలం, దేవేంద్రమ్మ, లక్ష్మీ గోపీనాయక్, ఉషన్న, పొట్టల జ్యోతి తదితరులు ఉన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కాజా నజీమ్ అలీ



**వెల్దండ :** మండల నూతన ప్రత్యేక అధికారిగా కాజా నజీమ్ అలీ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ మండల ప్రత్యేక అధికారిగా పనిచేసిన పత్యానాయక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరిగిన అధికారుల బదిలీలు వరంగల్ జిల్లాకు వెళ్లారు. జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న ఖజానాజీమ్ అలీ కి వెల్దండ మండల ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ సంతోష్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు కాజా నజిమ్ అలీ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా ప్రతినిధులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల సమస్యల పరిష్కరించే దిశగా విధులు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. అంతకు ముందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యపాల్ రెడ్డి. సీనియర్ అసిస్టెంట్ రేవంత్ రెడ్డి లు సిబ్బందితో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బుచ్చి రాములు హేమంత్ రెడ్డి. టైపిస్ట్ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు కవి మల్లెకేడి రామచందర్‌కు డాక్టరేట్



**చారకొండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శేరిఅప్పా రెడ్డిపల్లికి చెందిన ఉపాధ్యాయుడు, కవి మల్లెకేడి రాంచందర్ ఉస్మానియా యునిర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందాడు. మహాశేతాదేవి- కేశవరెడ్డి నవలల్లో జరిగిన జీవన చిత్రణ అనే అంశంపై డాక్టర్ కె. చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ను ప్రకటించింది. ఈసందర్భంగా డాక్టర్ బి. రాజరత్సం, ప్రొఫెసర్ సి. కాసిం, డాక్టర్ చావ్యా వెంకట్ రెడ్డి, డాక్టర్ సిల్మానాయక్, డాక్టర్ చంద్రశేఖర్ రావు, డాక్టర్ జగన్నాథరావు, డాక్టర్ బండారి ప్రేమ కుమార్, బందుమిత్రులు రాంచందర్ ను అభినందించారు. పరిశోధనలో సహకరించిన ప్రతి ఒక్కరికి రాంచందర్ ప్రత్యేక ధన్యవదాలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** వందమంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను డిప్యూటీ ఎంఆర్ఓ రాజీవ్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు వెంటనే చెక్కులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిత్యానందం, అశోక్, టౌన్అధ్యక్షుడు మిన్హాజ్, ఖాజా పాషా సర్ఫరాజ్, ఖయ్యుం, బెంజిమెన్, ఎర్ర ఆనంద్ గంగ్యా నాయక్, ఖాజా, గౌస్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్లోని కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సంతోష్





**నాగర్‌కర్నూల్,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్లోని కార్యాలయాలను గురువారం కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టరేట్లోని కార్యాలయాల్లో వసతులపై వివరాలు తెలుసుకొన్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మొదటి, రెండోవ అంతస్తులో గల వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కోశాఖవారీగా అధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. నిర్దేశిత సమయానికి కొంతమంది ఉద్యోగులు మాత్రమే హాజరవ్వటంతో అసహనం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్, రేపటి నుండి అందరు ఉద్యోగులు సమయానికి హాజరవ్వలని ఆదేశించారు, లేదంటే చర్యలు తప్పవని కలెక్టర్ సూచించారు. అనధికారికంగా కార్యాలయాలకు సిబ్బంది గైర్హాజరైతే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యాలయాలతో పాటు, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని హితవు పలికారు. అనంతరం కలెక్టరేట్లోని అన్ని శాఖలకు సంబంధించిన కార్యాలయాలను అక్కడ ఉన్న సదుపాయాలు, వసతులు, అవసరాల గురించి సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకొన్నారు. జిల్లా కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు ఏఏ శాఖలకు అవసరమనే వివరాలను తెలుసుకొని వాటిని సమకూర్చాల్సిందిగా కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు, సిబ్బంది ఇబ్బంది పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ మేరకు ఆయా కార్యాలయాలకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందని వారికీ తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారు లను ఆదేశించారు.

# పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలలో ఉండాలి

### - జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల సన్మాన కార్యక్రమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పదవీ కాలం ముగిసిన ప్రజాప్రతినిధులు ప్రజలలో కలసిపోయి మళ్ళీ గెలిచిరావాలని, మీకు అండగా నేను వుంటానని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. పదవీ కాలం ముగుస్తున్న ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం గురువారం నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించారు. అన్ని మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వారందరికీ సన్మానం చేసి పదవీ కాలం దిగ్విజయంగా ముగించుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని పదవిలో ఉన్నపుడు చేసిన మంచిపనులు శాశ్వతంగా నిలిచిపోతాయని ఆయన అన్నారు. 10ఏండ్లు కె.సి.ఆర్ తెలంగాణలో అద్భుత అభివృద్ధి చేశారని అన్నారు. జరుగుతున్న అభివృద్ధిపై ఈర్ష ద్వేషాలతో దుష్ప్రచారం చేసి కె.సి.ఆర్ గారిని ఓడించి అభివృద్ధి అడ్డుకున్నారని అన్నారు.తెలంగాణ ద్రోహి చంద్రబాబు మళ్ళీ మన రాష్ట్రంలో కల్పించుకుంటున్నాడని తెలంగాణ ద్రోహుల పట్ల అప్రమత్తంగా వుండాలని ఆయన పేర్కొన్నారు. సన్మాన గ్రహీతలలో కృష్ణా నాయక్,సేనాపతి, సమ్యానాయక్,పద్మ వెంకటేష్ ఎం.పి.టి. సీలు,జిల్లా నాయకులు గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, పి.రమేష్ గౌడ్, పరంజ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, వేణు, వెంకటస్వామి, తిరుపతయ్య , చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నను రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం : డిసిఓ రఘునాథ్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతన్నను రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని డిసిఒ రఘునాథ్ అన్నారు. కల్వకుర్తి పిఎసిఎస్ పరిధిలోని కల్వకుర్తి, ఊరుకొండ మండలాలలోని సంఘం సభ్యులుగా ఉన్న రైతులతో పిఎసిఎస్ కార్యాలయంలో ఆ సంఘం చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అధ్యక్షతన అత్యవసర మహాజన సభ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి సి ఓ రఘునాథ్ హాజరై మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా అందించడం కోసమే మహాజన సభ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రఘునాథ్ పేర్కొన్నారు, సమావేశానికి హాజరైన 257 మంది భూమి సాగు చేసే ప్రతి రైతులకు ఏలాంటి నిబంధనలు లేకుండా రైతు భరోసా అందించేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు చైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యాంసుందర్, ఏ ఓ శ్రీలత, డైరెక్టర్లు రాము నాయక్, శ్రీనివాసరావు, వెంకటయ్య, ఫరీదా బేగం, రాజవర్ధన్ రెడ్డి, కృష్ణ గౌడ్, సైదమ్మ, సీఈఓ వెంకట్ రెడ్డి, ఏఈఓ లు, కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయిలు పెంచాలి



**అయిజ మేజర్ న్యూస్ :** కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా బిజెపి అధ్యక్షులు ఎస్ రామచంద్రారెడ్డి రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారం లోకి వచ్చిన తర్వాత గత పదిహేనులుగా కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలను అమలు చేసిందని మళ్లీ ప్రైవేటు కరుణ విధానాలను వేగంగా అమలు చేసేందుకు ముందుకు పోతుందని అందులో భాగంగా దేశంలోని కార్మిక వర్గానికి నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను అమలు చేసేందుకు సిద్ధమైందని దీనితోపాటు కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత సామాజిక భద్రత లేకుండా చేస్తుందని కనీస వేతనాలు గాని ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యాలు గాని ఎక్కడ అమలు చేయడం లేదని ఒకపక్క ధరలు పెరిగి సామాన్య మధ్యతరగతి ప్రజలతో పాటు కార్మిక వర్గం ధరలబారాలు మోయలేక ఇబ్బందుల గురవుతున్నారని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 10 జిల్లాలోని మండల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలకు అఖిలభారత సిఐటియు కమిటీ పిలుపునిచ్చిందని ఈ పిలుపులో జిల్లాలో ఉన్నటువంటి యావత్తు కార్మిక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అలాగే మధ్యాహ్నం భోజన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికలు వచ్చిన హామీ ప్రకారం కనీసం పదివేల రూపాయలు గ్యాస్ సబ్సిడీ మరియు గుడ్లు స్కూలు సరఫరా చేయాలని కార్మికుల గుర్తింపు కార్డులు కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని ప్రమాద బీమా ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని అక్రమ తొలగింపు లాపాలని ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మల్లేశ్వరి, గిడ్డమ్మ,వీరేశమ్మ,గోవిందమ్మ, లక్ష్మి,సుజాత, జయమ్మ, పారిజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పళ్ళ హనుమాన్ మందిరానికి బోరు వేయించిన భీష్మ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లో బుధవారం రోజు పళ్ళ హనుమాన్ మందిరం భక్తుల కోసం భీష్మ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ అధినేత రాజ్ కుమార్ రెడ్డి (భీమేష్) ఆధ్వర్యంలో బోరు వేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పళ్ల హనుమాన్ భక్తులు, యువ ఫ్రెండ్స్, 10 వ మేఘ శ్రీబద్రావ్ స్థానికులు పాల్గొని బోరు నీళ్ళు విజయవంతం అవడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు మే నో ప్రకారం భోజనం పెట్టాలి : డిటిడిఓ కమలాకర్ రెడ్డి



**పదర, మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డిటిడిఓ కమలాకర్ రెడ్డి గురువారం నాడు వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, రికార్డులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆయన సూచించారు, విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా వసతి గృహాన్ని, పరిసరాల శుభ్రతను పాటించాలని ఆయన సూచించారు, విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలని ఆయన అన్నారు, అదేవిధంగా అన్ని తరగతులలో చదువులు ప్రతిభ కనబరిచే విధంగా చూడాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతమ్మ తదితరులు ఉన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం




**మహబూబ్ నగర్ మేజర్‌న్యూస్:** జూన్ 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో అవకతవకలు ఉన్నాయని పరీక్ష మళ్లీ నిర్వహించాలని దేశ వ్యాప్త విద్యా సంస్థలు బంద్ పిలుపు మేరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గురువారం బంద్ విజయవంతం చేశామని ఎస్ ఎఫ్ ఐ ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్,ఎ ఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పిడి ఎస్ యూ జిల్లా కార్యదర్శి సీతారాం పాల్గొన్నారు.సంఘ నాయకులు మాట్లాడుతూ, జూన్ 14న నీట్ ఫలితాలు విడుదల చేస్తామని చెప్పి అంతకన్నా ముందే జూన్ 4వ తేదీన విడుదల చేశారని అన్నారు. ఒక దిక్కు దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఉండటంతో, అందులోనే నీట్ ఫలితాలు విడుదల చేయడం సరైన పద్ధతి కాదని, విద్యార్థులను మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు భరత్,ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షుడు అవేజ్, ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మరియు, ఎస్ఎఫ్ఐ, ఏఐ ఎస్ఎఫ్ ఎన్ఎస్యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ నెట్ పరీక్షల పై సమగ్ర విచారణ జరిపించాలి



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** నీట్ నెట్ పరీక్షలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తూ ఎన్ఎస్యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ పీడీఎస్యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం దేశ వ్యాప్తంగా కేజీ టు పీజీ స్కూళ్లు, కాలేజీలు బందుకు నవాబ్ పేట మండలం లోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు స్కూల్,కాలేజీలను బందు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు సల్లూ భాయ్ సాజిద్ మాట్లాడుతూ ఎన్టీఏను రద్దు చేయాలని కేంద్ర విద్యశాఖమంత్రి రాజీనామా చేయాలని గత 5 సంవత్సరాలలో దాదాపు 65 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయని.దీనితో విద్యార్థులు నష్టపోయారని తెలిపారు.దీనికి అన్ని విద్యర్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు వివిధ గ్రామాల్లో, మండలంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను సంపూర్ణంగా బందును చేయించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ లో ప్రత్యేక పాలన



**గండీడ్ మేజర్ న్యూస్:** మండల పరిషత్ పాలకవర్గాలకు గురువారంతో ఐదేళ్ల గడువు ముగిసింది. గండీడ్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ మాధవి నుండి ప్రత్యేక అధికారి వి.పాండు బాధ్యతలు చేపట్టారు.ఇప్పటికే గండీడ్ మండలానికి ప్రత్యేక అధికారిగా ఉన్న ఆయన అదనంగా మండల పరిషత్తు బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న,ఏపీవో హరిశ్చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చర్యలతో తీవ్ర మానసిక ఒత్తిడిలో మిల్లర్‌లు



- వనపర్తి జిల్లాలో గుండెపోటుతో రైస్ మిల్లర్ మృతి
- కేసులు నమోదు చేస్తామంటూ మిల్లర్‌ల ఆధార్ కార్డులు, ఆస్తుల వివరాలు సేకరిస్తున్న సివిల్ సప్లై రెవెన్యూ శాఖల అధికారులు
- ప్రభుత్వం ఒక ఏసీకే కు 1080 బస్తాల వరి ధాన్యం ఇస్తే
- 1400 బస్తాల వరి ధాన్యాన్ని మిల్లింగ్ చేసిన ఒక ఏసీకే బియ్యం రాక రైస్ మిల్లర్లు సతమతం
- ఆత్మకూరులో ఆర్ఆర్ యాక్టివ్ ప్రయోగించడంతో భయాందోళనలో మిల్లర్లు, వారి కుటుంబాలు

**మదనపురం, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా మదనాపురం మండలం గోపన్ పల్లి గ్రామంలో రైస్ మిల్లర్ వెంకటేష్ గౌడ్ గురువారం తెల్లవారుజామున గుండెపోటుకు గురై మృతి చెందాడు. - రైస్ మిల్లర్ లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు 2022 -23 సంవత్సరానికి సంబంధించిన రవి సీజన్ వరి ధాన్యాన్ని ప్రభుత్వం రైస్ మిల్లర్లకు పంపిణీ చేసింది. ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్టి వరి ధాన్యానికి టెండర్లు పిలవడంతో కొంతమంది ఈ టెండర్లలో పాల్గొని వరి ధాన్యాన్ని టెండర్ ద్వారా దక్కించుకున్నారు. గత ఏడాదిన్నర క్రితం ఇచ్చిన వరి ధాన్యంలో తీవ్రమైన తరుగు రావడంతో పాటు అకాల వర్షాలకు వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దానికి తోడు గోదాంల అద్దెలు, హమాలి చార్జీలు కూడా బాగా పెరిగాయి. ఇటీవల వరి ధాన్యం టెండర్లలో పాల్గొన్న వారు మిల్లుల దగ్గరకు వచ్చి ధాన్యం నాణ్యత లేకపోవడంతో తమకు డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తేవడంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తో పాటు రాష్ట్రంలోని రైస్ మిల్లర్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందులో భాగంగా చాలామంది రైస్ మిల్లర్ లు ప్రతిరోజు నిద్రలేని రాత్రులను గడపాల్సి వస్తుంది. దానికి తోడు సివిల్ సప్లై అధికారులతో పాటు రెవెన్యూ శాఖల అధికారులు ప్రతిరోజు మిల్లుల దగ్గరకు వెళ్లి కేసులు నమోదు చేస్తామని ఆర్ఆర్ యాక్ట్ ను ఉపయోగిస్తామని రైస్ మిల్లులపై ఒత్తిడి తీసుకురావడంతో ఏమీ చేయాలో దిక్కు తోచని స్థితిలో రైస్ మిల్లర్ లు కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 1082 బస్తాల వరి ధాన్యం రైస్ మిల్లర్ కు ఇస్తే ఒక ఏసికె అనగా 582 బస్తాల బియ్యం (ఒక్కో బస్తా 50 కిలోల బియ్యం) ఇవ్వాల్సి ఉంటుంది, కానీ ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యం బస్తాల్లో 1350 బస్తాల నుండి 1400 బస్తాల వరి ధాన్యం మిల్లింగ్ చేసిన ఒక ఏసీకే బియ్యం రావడం లేదని రైస్ మిల్లర్లు వాపోతున్నారు . ఇటీవల వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ఒక రైస్ మిల్లర్ పై వనపర్తి జిల్లా సివిల్ సప్లై అధికారులు క్రిమినల్ కేసు ఆర్ఆర్ యాక్టును ప్రయోగించడంతో జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారి కుటుంబాలు తీవ్రంగా మానసిక ఒత్తిడిని అనుభవిస్తున్నారు. ఇలాగే అధికారుల ఒత్తిడి రైస్ మిల్లర్ పై ఉంటే ఎంతోమంది రైస్ మిల్లర్లు ఆత్మహత్యలు , గుండెపోటుకు గురి అవుతున్నారు. ప్రభుత్వం రైస్ మిల్లర్ ల పట్ల మానవతా దృక్పథంతో ఆలోచించి తమను ఆదుకోవాలని వనపర్తి జిల్లా రైస్ మిల్లర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని సివిల్ సప్లై కమిష్ నర్ ,సివిల్ సప్లై అధికారులను కోరారు.

## సమన్వయంతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలి - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రామాలలో విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచే దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు కోరారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలో నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో " సంపూర్ణత అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి గ్రామంలో అభివృద్ధి సాధించే విధంగా ప్రతిజ్ఞ గావించారు. కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందు జిల్లా అదరపు కలెక్టర్ నీతి ఆయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, సంబంధిత అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడుతూ, నీతి ఆయోగ్ ద్వారా దేశంలోని 500 మండలాలను వెనుకబడిన మండలాలుగా గుర్తించడం జరిగిందని, ఇందులో గట్టు మండలాన్ని కూడా వెనుకబడిన మండలంగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈనెల 4వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు 6 అంశాలపై అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు, బాలింతలకు పౌష్టికాహారం, మండలంలోని గ్రామాలలో 30 సంవత్సరాలకు పైబడిన వారిలో రక్తపోటు, మధుమేహం వ్యాధులను గుర్తించడం, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేయడం, మహిళా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ 100 శాతం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. గట్టు మండలంలో వైద్య విద్య ఆరోగ్యం వ్యవసాయ రంగాలలో అభివృద్ధి పరిచేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలి అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి, కొత్తగా ఏర్పడే మహిళా సంఘాలకు ఆర్థిక అభివృద్ధి కోసం రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో గర్భిణీలు, బాలింతల ఆరోగ్యం పట్ల ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రత్యేక చరచూపాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం తదితర అంశాలపై వైద్య శాఖ ఆధ్వర్యంలో స్కిట్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. టీచ్ ఫర్ చేంజ్, భవిష్య భారత్ అనే స్వచ్ఛంద సంస్థలు జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు పనిచేయడం జరుగుతుందని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తమ వంతు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ ఢిల్లీ ప్రతినిధి శ్రియ నాయర్, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, వైద్య విద్య శాఖల అధికారులు, ఎంపీడీవో చెన్నయ్య, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, స్థానిక ప్రజాప్రతినిధులైన మాజీ ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి శ్యామలతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన ఎమ్మెల్యే పై ఆరోపణల

- పీసీసీ జిల్లా అధ్యక్షుడు ఆరోపణపై చిన్నారెడ్డి ఆంతర్యం ఏమిటి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి పైన పిసిసి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆరోపణ చేయడం ఎంతవరకు సమంజసం అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే పైన పార్టీలో ఉంటూ క్రమశిక్షణ కమిటీలో పని చేస్తూ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆరోపించడం లో చిన్నారెడ్డి ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు చిన్నారెడ్డి పక్కనే ఉంటూ ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తుంటే మౌనంగా ఉండడం ఏమిటని నాయకులు ప్రశ్నించారు పిసిసి ఎన్నిక చేసిన ఎమ్మెల్యే పై తప్పు ఆరోపణ చేయడం పార్టీని అగౌరవ పర్చినట్లు అన్ని అన్నారు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా ఉంటూ ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే లేకుండా కిల గణపురం మండలంలో హెల్త్ సెంటర్ ప్రారంభించారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి వెంకటేష్ శివన్న శేఖర్ నాగశేష్ యాదవ్ గంట వెంకట్ రెడ్డి బాల పి రు మేస్త్రి బాలయ్య పార్థసారథి వెంకటయ్య శ్రీశైలం ఎండి కాలిక్ బాలయ్య శాంతయ్య

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ - కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి ఏ తిరుపతి రెడ్డీ

**మద్దూరు మేజర్ న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గ 8 మండలాల సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం రోజు కొడంగల్ నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర ఏ తిరుపతి రెడ్డి మొత్తము 225 చెక్కులను రూపాయలు 1,39,00,000 చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ అధికారి వెంకటరెడ్డి ,మద్దూరు మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు, చెన్నప్ప, రామేష్, రెడ్డీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు తది తరులు పాల్గొన్నాను.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
5 జూలై 2024

## బాసర ట్రిపుల్ ఐటీ కి విద్యార్థుల ఎంపిక



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** 2023 -24 విద్యా సంవత్సరంలో గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చదివిన ఏ ఉదయ్ కుమార్, కె లాల్‌కుమార్‌లు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి తెలిపారు. వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఇన్చార్జ్ హెచ్ ఎం శివ ప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## మండల ప్రత్యేక అధికారిగా డిపిఓ కృష్ణ బాధ్యతలు స్వీకరణ



**లింగాల, మేజర్ న్యూస్:** మండల ప్రజా పరిషత్ లో గురువారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. బుధవారం తో మండల ప్రజా పరిషత్ పాలకమండల పదవీకాలం ముగియడంతో లింగాల మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ నియమితులయ్యారు. మండల ప్రత్యేక అధికారిగా గురువారం బాధ్యతలు స్వీకరించిన డిపిఓ కృష్ణను ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీ ఓ కర్ణ నాయక్,ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ ఏపిఓ ఇమామ్ అలీ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. పరిచయ కార్యక్రమం అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ పాలక మండలి ముగిసిన నేపథ్యంలో అధికారుల బాధ్యతలు మరింత పెరిగాయని అన్నారు. అధికారులు బాధ్యతలు విస్మరించకుండా మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హుల చెంతకు చేర్చాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా ఈజీఎస్ పనులు నిర్వహిస్తూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని సూచించారు. గ్రామ కార్యదర్శులు సమయపాలన పాటిస్తూ పల్లెల్లో పారిశుధ్యం లోపించకుండా చూడాలని గ్రామాలు అభివృద్ధితోనే మండలం పురోభివృద్ధి చెందుతుందని చెందుతుంద అన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం నీట్ పరీక్ష పేపర్ లీకేజీ నీ నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల తరగతులకు బహిష్కరించారు. మెడికల్ విద్యార్థులు రాస్తున్న నీట్ పరీక్ష పేపర్లను లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బాధ్యులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు కోరారు. దీంతో పాటు రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల దగ్గర వసూలు చేస్తున్న అధిక ఫీజులను తగ్గించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులను ప్రభుత్వము కల్పించాలని కోరారు. స్టాలిన్ దిలీప్ కుమార్ సన్నీ శేషు విగ్నేష్ బి శివుడు కాసిం రామ్ చరణ్ పవన్ కళ్యాణ్ నాగేష్ లికేష్ ప్రజా సంఘాల నాయకులు బి బాలస్వామి బి శివరాములు విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం కార్యాలయాన్ని గురువారం జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఆకతాయిల వలన మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే మహిళ హెల్ప్ లైన్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ, వాట్సాప్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీసీఆర్‌బి డీఎస్పీ కృష్ణ కిషోర్ , సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ముని, సీ సి ఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్, ఏహెచ్టీయు ఎస్సై అంజద్ భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



**మక్తల్ మేజర్ న్యూస్:** నీట్,నెట్ పేపర్ల లీకేజీని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు, యన్.యస్.యు.ఐల ఆధ్వర్యంలో మక్తల్‌లో ప్రైవేటు, ప్రభుత్వ విద్య సంస్థలను బంద్‌ను విజయవంతం చేయడం జరిగింది. విద్యార్థులను ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పి.డి.యస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృధ్వి రాజ్, యన్.యస్.యు.ఐ అధ్యక్షుడు అఫ్రోజ్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు నాయకులు శేఖర్ అజయ్, రాకేష్, గణేష్, అనూష, అఖిల, గోవిందమ్మా, సంగీత, స్వాతి, పౌర్ణమి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు హర్షవర్ధన్, సాయి కుమార్ ,నరేష్ కుమార్, సురేష్, రమేష్ యన్.యస్.యు.ఐ నాయకులు షకీల్, అరవింద్,శివ, మణికంఠ,నాగరాజ్, నర్సింహాలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందులో భాగంగా వనపర్తి జిల్లాలో ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు, ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ నిర్వహించి రాజీవ్ చౌరస్తాలో విద్యార్థులతో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు చరణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు భరత్,సాయి ,మహేష్ ,వెంకటేష్,రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ పిడిఎస్యు నాయకులు రమేష్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు చరణ్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా గురువారం దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు విద్యార్థి యువజన సంఘాల పిలుపుమేరకు మండల కేంద్రంలో ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ మరియు గవర్నమెంట్ విద్యాసంస్థల బంద్ విజయవంతం అయ్యిందని మిడ్జిల్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు శ్రీశైలం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన సమర్థమైన పరీక్ష నిర్వహించడంలో ఎన్డిఏ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు నిరంతర పేపర్ లీకేజీలు పరీక్షల వాయిదాలలో ఇది స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని విద్యార్థులకు అన్యాయాలపై తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు సల్మాన్ నరేష్ ప్రశాంత్ మహేష్ గణేష్ సాయి శ్రీకాంత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




**బాలానగర్ మేజర్ న్యూస్ :** నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్, వామపక్ష విధార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థలు బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని, ఈ కార్యక్రమం విజయవంతం అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు చంటి మాట్లాడుతూ ఇటీవల పరీక్షలు రాసి ,నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, విధార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసులు నిర్బంధాల అణిచివేత చర్యలను ఆపాలన్నారు. అదే విధంగా పాఠశాలల మూసివేతను ఆపాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, చంటి, వెంకటేష్, ఆనంద్, చందు, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

### - జిల్లా కలెక్టరు బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమురయ్య ఫోటోకు దండ వేసి నివాళు లర్పించారు అనంతరం పర్యావరణహితం తయారుచేసిన చేతి సంచులను కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేయించారు. అనంతరం కలెక్టర్ ను జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నజీమ్ ఆలీ అప్సర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, జిల్లా భూగర్భ జల శాఖాధికారి రమాదేవి , జిల్లా మేదర సంఘం అధ్యక్షులు తిరుపతయ్య, బుడగ జంగాల నాయకులు హుస్సేన్ ,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

***దొడ్డి కొమరయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకం***

***- జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి***



**వనపర్తి ప్రతినిధి , మేజర్ న్యూస్ :** తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమరయ్య జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి అన్నారు.బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఐ.డి.ఒ.సి. ప్రాంగణంలో నిర్వహించగా జడ్పి చైర్ పర్సన్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కొరకు పోరాటం చేసిన వీరులను ఎప్పటికీ మరచిపోవద్దనీ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రం, దేశం అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని సూచించారు. బి సి సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు నాగరాజు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య కురుమ వర్ధంతిని గురువారం మండల పరిధిలోని



అజిలాపూర్ గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ వెంకటేష్ కురుమ. కుర్మ యువత రాష్ట్ర నాయకులు కాల వెంకటేష్ కురుమ. ఎస్ఎంసి వైస్ చైర్మన్ కలే.భీరప్ప కురుమ. నాయకులు. కలే .మల్లేష్ కురుమ. బండ యాదయ్య కురుమ. బండ జంగయ్య కురుమ. బండ మల్లేష్ కురుమ. బండ దేవరాజ్ కురుమ. కాలే నిరంజన్ కురుమ. కాలే శ్రీశైలం కురుమ. కాలె తిరుపతి కురుమ. తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరుణను సన్మానించిన మండల బిజెపి నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం పాలమూరులో నిర్వహించిన కృతజ్ఞత సభ కు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ప్రమాణ స్వీకారం తర్వాత విచ్చేసిన శుభ సందర్భంగా మండల బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ,శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్ , మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, రాఘవేంద్ర, పిట్టల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి డీకే అరుణను సన్మానించిన నిడ్జింత గ్రామస్తులు



**మద్దూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నిడ్జింత గ్రామనికి చెందిన బిజెపి నాయకుడు రాజు గౌడ్ గురువారం పాలమూరు లో నిర్వహించిన బిజెపి ఎంపి సన్మాన సభలో డీకే అరుణ కు పుష్ప గుచ్చం అందించి సన్మంచినారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## 3,52,500 రూపాయలు పలికిన తైబజారు వేలం




**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కోయిలకొండ గ్రామ పంచాయతీలో నిర్వహించిన వేలం పాటలో తై బజారు వేలం 3,52,500 పలికింది. వేలంపాటలో మండల కేంద్రానికి చెందిన మైబుఖాన్ అందరికంటే ఎక్కువ గా పాడి దక్కించుకోవడం జరిగింది. సోమవారం రోజు సంతలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలికే రూపాయలు వసూలు చేయాలని అధికారులు సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, కృష్ణయ్య , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విధ్యాసాగర్ గౌడ్, జగన్ గౌడ్, రాజ్ కుమార్ , పి .శేఖర్ ,రామస్వామి, నాగరాజు, రమేష్, శ్రీను, మనోజ్ కుమార్, విక్రమ్ గౌడ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం : ఈవో సీత నాయక్



**దేవరకద్ర :** మండల కేంద్రంలోని స్థానిక హరిజెన్ వాడలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల వెనుక భాగం. ప్రయాణికులు. కాలనీవాసులు నడిచేటటువంటి. రోడ్డు బాటలో రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు గుంపులుగా పేరుకుపోయి ఉన్నాయి గత సోమవారం సూర్య దినపత్రికలో వార్త రాయడం జరిగింది. స్పందించిన గ్రామపంచాయతీ ఈవో సీతయ్య నాయక్ గ్రామపంచాయతీ సిబ్బందిలతో ముళ్ళ పొదలను తొలగించి కాలనీవాసులకు. పాఠశాల విద్యార్థులకు ప్రయాణికులకు ఊరట కలిగించారు. గ్రామ పంచాయతీ ఈవో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని గ్రామంలోని ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని వారు అన్నారు.

## పీయూ అధ్యాపకుడికి ఓయూ డాక్టరేట్



**మహబూబ్‌నగర్ పియుమేజర్‌న్యూస్:** పాలమూరు యూని వర్సిటీలో మాస్టర్ అఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసి ఎ) విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న మహమ్మద్ గౌస్ మొహిద్దీన్ ఓయూ నుంచి డాక్టరేట్ పట్టా పొందారని గురువారం పియు అధ్యాపకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్,ఒప్పంద అధ్యాపక సంఘ నాయకులు డా రవి కుమార్,డా భూమయ్య,డా అర్జున్ కుమార్ లతో పాటు అధ్యాపకులు డా ప్రభాకర్ రెడ్డి, డా ఈశ్వర్, డా సీలేష్,డా సిద్దారమ గౌడ్, డా సోమేశ్, డా సబితా మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## మంత్రివర్గంలో వంశీకృష్ణకు అవకాశం కల్పించాలి

### - కాంగ్రెస్ ఓబీసీ నాగర్ కర్నూల్ జిల్లా ఛైర్మన్ గిరివర్ధన్ గౌడ్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నాగర్ కర్నూల్ జిల్లా ఛైర్మన్ గిరివర్ధన్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. దాదాపు 20 ఏళ్లుగా నాగర్ కర్నూల్ జిల్లాలో పార్టీకి పెద్దదిక్కుగా ఉండి కాపాడుతూ వస్తున్న వంశీకృష్ణకు మంత్రివర్గంలో చోటు కల్పించడం వలన నల్లమల్ల ప్రాంతానికి మేలు జరుగుతుందని అన్నారు. దాదాపు 15 ఏళ్ల పాటు అధికారంలో లేకపోయినా ఎన్ని ప్రలోభాలకు గురిచేసనా పార్టీ కార్యకర్తలను కాపాడుతూ అండగా నిలిచిన వంశీకృష్ణకు మంత్రివర్గంలో చోటు కల్పించి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ మారకుండా ఉన్న నేత వంశీకృష్ణనేనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి , సీనియర్ నేతలు నల్లమల ప్రాంతానికి న్యాయం చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గెలిచారని, ప్రజల ఆధారాభిమానాలు చూరగొంటున్న వంశీకృష్ణకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని నల్లమల ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## స్టేట్ ఫిషరీస్ కమిషనర్ ని కలిసిన జిల్లా డి ఎఫ్ సి ఎస్ ఛైర్మెన్ ఎ.కాంత్ కుమార్



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** హైదరాబాద్ మాత్స్య భవన్ లో రాష్ట్ర ఫిషరీస్ కమిషనర్ ప్రియాంక ఆలా ను గురువారంనారాయణపేట జిల్లా ఫిషరీస్ ఛైర్మెన్ ఎ కాంత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.

## తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తున్న దొంగలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగలు వరుసగా చోరీలకు పాల్పడుతు న్నారు. స్థానికులు తెలిపిన వివరాలు గత రెండు రోజుల క్రితం విద్యానగర్ కాలనీలో మాజీ ఎంపీపీ రామేశ్వరమ్మ, కల్వకుర్తి విజయ డైరీ లో పనిచేస్తున్న శ్రీమన్నారాయణ, అదేవిధంగా పద్మ అద్దెకు ఉంటున్న ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగలు ఇళ్లల్లో చొరబడ్డారని తెలిపారు, మాజీ ఎంపీపీ రామేశ్వరమ్మ ఇంట్లో 15వేల వరకు నగదు చోరీ అయినట్లు మాజీ ఎంపీపీ భర్త శ్రీనివాస్ రెడ్డి తెలిపారు, అవసరాల నిమిత్తం 15వేల నగదును బీరువాలో పెట్టడం జరిగిందని పేర్కొన్నారు, పోలీసులు గస్తీ పెంచి దొంగతనాలను నివారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితులకు రిమాండ్ : ఎస్ ఐ మహేందర్

**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వర్ష శేఖర్ అనే వ్యక్తిని తిరుమలగిరి గ్రామానికి చెందిన మూడవత్ రాజు మూడవత్ శీను డిండి మండలంలోని ఎడ్ల గడ్డ తాండాకు చెందిన రాత్లావత్ గణేష్ పాత గొడవలను మనసులో పెట్టుకొని ఈ నెల రెండవ తేదీన తిప్పారెడ్డిపల్లి గేట్ సమీపంలో బీరు సీసా తో పొడిచి గాయపరచడం జరిగింది. ఇట్టి దాడిపై వర్ష శేఖర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి ముగ్గురు నిందితులను గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పి. మహేందర్ తెలిపారు.

## పురుగుల మందు తాగి మహిళా మృతి



**చారకొండ మేజర్ న్యూస్ :** మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి వివాహిత మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం శిరుసనగండ్ల గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం సిరుసనగండ్ల గ్రామానికి చెందిన గ్రామీణ డాక్టర్ హరినాథ్ రాజ్ కూతురు రాజశ్రీ 29 సంవత్సరాలు. కృష్ణాజిల్లా ఖమ్మంపాడు కు చెందిన శేషు కుమార్ తో 2014లో రాజశ్రీ కి వివాహమైంది. పిల్లలు లేని కారణంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. మూడు నెలల క్రితం పిల్లల విషయంలో భర్తతో గొడవపడి వచ్చి తల్లిదండ్రులతో కలిసి ఉంటుంది. బుధవారం మండలంలో వ్యక్తిగత పనుల నిమిత్తం తల్లిదండ్రులు చారకొండకు వెళ్లారు. భర్తతో ఫోన్ మాట్లాడుతూ మనస్థాపానికి గురైన రాజశ్రీ మధ్యాహ్నం 12 గంటలకు పురుగుల మందు సేవించింది. స్థానికులు తల్లిదండ్రులుకు సమాచారం ఇవ్వడంతో ఆమెను మెరుగైన వైద్యం కోసం నల్గొండ జిల్లా మాల్ లోని పీపుల్స్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించి రాత్రి 12 గంటల సమయంలో రాజశ్రీ మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతురాలు తండ్రి హరినాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యువకుడు అదృశ్యం కేసు నమోదు



**పానగల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రేమొద్దుల గ్రామానికి చెందిన 22 ఏళ్ళ కటిక సాయి కిరణ్ అనే యువకుడు అదృష్టమైనట్లు పానగల్ ఎస్సై కళ్యాణ్ రావు తెలిపారు. అదృశ్యమైన యువకుడు సాయికిరణ్ గత ఐదు రోజులుగా ఇంటి నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని అతని ఆచూకీ కోసం కుటుంబసభ్యులు వెతికినప్పటికీ ఎలాంటి జాడ తెలియకపోవటంతో సాయి కిరణ్ సోదరుడు సాయి తేజ గురువారం పానగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు, యువకుడు అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై కళ్యాణ్ రావు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలి : ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ.నర్మద




**ఐజ మేజర్ న్యూస్ :** గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అయిజ పీహెచ్ లో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.నర్మద మాట్లాడుతూ రోజు వారీగా ఓపి200 నుండి 250 వరకు వస్తున్నారు.పీహెచ్ లో పడకల కొరతా ఉంది కేవలం 6 పడకలే ఉన్నాయి. కొత్తగా 30 పడగలకు సంబంధించి నిర్మాణం జరుగుతుంది. అది ఇంకా ప్రారంభించలేదు పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేసి తక్షణమే ప్రారంభించాలి. మందుల కొరత తీవ్రంగా వుంది. అవసరమైన మందులు సరఫరా చేయాలి రెగ్యులర్ డాక్టర్‌లు లేరు అదనంగా డాక్టర్ లని వెంటనే ఏర్పాటు చేయాలి.నర్సులు, ఏఎన్ఎం ల కొరత ఉంది వెంటనే భర్తీ చేయాలి. మంచినీటి సమస్య వుంది.బాత్రూం లోనీళ్లు లేనందుకు బాత్రూంలు వాడకంలో లేవు. రెగ్యులర్ ల్యాప్ టెక్నీషియాన్ లేరు కాంట్రాక్టు వాళ్ళు ఉన్నారు. డెలివరీ కిట్ లు ఇవ్వటం లేదు. గర్భవతులకు న్యూట్రిషన్ కిట్ కూడ ఇవ్వటం లేదు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కాంతమ్మ,లక్ష్మీ, సుజాత, జయమ్మ, సుజాత, మలేశ్వారి తదితరులుపాల్గొన్నారు.

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐ.పి.యస్ ఆదేశాల మేరకు మక్తల్ మండల పరిధిలోని మంతన్ గోడ్ గ్రామంలో యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించ దానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు, గ్రామ పెద్దలు, పోలీసు సిబంది, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పేటలో ఘోర రోడ్డు ప్రమాదం

### - ఒకరు మృతి, ఒకరికి వ్యక్తికి తీవ్ర గాయాలు





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గురువారం జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది స్థానికుల కథనం మేరకు గొడుగేరి ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఇద్దరు యువకులు స్కూటీపై ప్రధాన రహదారి పైకి వస్తుండగా అదుపుతప్పి వేగంగా వెళుతున్న టిప్పర్ ఒక్కసారి గా డికొట్టడం తో మక్తల్ పట్టణానికి చెందిన నరసింహారెడ్డి (34) అక్కడికక్కడే మృతి చెందాడం జరిగింది మృతుడు మక్తల్ నుండి వచ్చి నారాయణపేట కుర్వ గేరిలో అద్దెకుంటున్నరని మృతుడు భార్య మున్సిపాలిటీలో పనిచేస్తుందని తను కూడా ఏదైనా పని వెతుక్కుందాం అని గురువారం సాయంత్రం సరాఫ్ బజార్ లో బంగారం దుకాణం లో పనికోసం వెళుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. మృత్యువుడు భార్య పూర్తిగా కళ్ళు కనబడవు నర్సిరెడ్డికి రెండేళ్ల బాబు ఉన్నట్లు సమాచారం. స్కూటీ పై వెనక ఉన్న మరో వ్యక్తి వెంకటేశ్వర్ రెడ్డి చేతికి బలమైన గాయం తగిలింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియారావాల్సి ఉంది. జిల్లా కేంద్రంలో నెంబర్ ప్లేట్ లేకుండా టిప్పర్లు ఇష్టానుసారంగా ఓవర్ స్పీడ్ తో వెళ్తున్నట్లు , ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

## సూర్య కథనానికి స్పందన

# ఆక్రమించుకున్న మున్సిపల్ స్థలంలో ప్లాట్ల రాళ్లు తొలగింపు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిది లోని విద్యానగర్ కాలనీలో సర్వేనెంబర్ 54/ఏ అఖిలా బేగం వెంచర్ లో మున్సిపాలిటీ కి చెందిన 14 వందల గజాల స్థలాన్ని ఒక కౌన్సిలర్ భర్త, బిఆర్ఎస్ నేత గత ప్రభుత్వంలో ఆక్రమించుకున్నారు. ఆక్రమించుకున్న మున్సిపాలిటీ స్థలంపై సూర్య దిన పత్రికలో వివిధ రూపాల్లో కథనాలు రావడంతో స్పందించిన మున్సిపల్ అధికారులు గురువారం ఆక్రమించుకున్న 14 వందల గజాల స్థలాన్ని గుర్తించి స్థలంలో ఉన్న ప్లాట్ల రాళ్ళను డోజర్ సహాయంతో తొలగించారు, ఈ స్థలాన్ని ప్రజల అవసరాల నిమిత్తం అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు, కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్లను పున: పరిశీలన చేస్తామని, ఎవరైనా మున్సిపాలిటీ స్థలాలను ఆక్రమించుకున్నారని తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ శ్రీధర్, శ్రీకాంత్, రామ్ సాగర్, యాదగిరి తదితరులు ఉన్నారు.

## కెజిబివిని తనిఖీ జిసిడిఓ శుభలక్ష్మి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం జిసిడఓ శుభలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకుని వంటరూంతో పాటు స్టోర్ రూంను అదేవిధంగా రికార్డులను పరిశీలించారు విద్యార్థులకు వండిన బోజనాలను రుచి చూశారు. విద్యార్థుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. వర్ష కాలంలో విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని భోజనం చేసి తప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయారదన్నారు. ఆమె వెంట ఇంచార్జ్ ఎస్ ఓ ఉమామహేశ్వర , తేజస్విని, రాధ , ప్రశాంతి , అంజలి, రాణి, మంజుల, శైలజ

## నేడు నల్లమల్లలో పర్యటించనున్న మంత్రి



**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి రేపు నల్లమలలో పర్యటించనున్న మంత్రి జూపల్లి, జూలై 5, 6న.. రెండు రోజుల స్టడీ టూర్, పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై అధ్యయనం – క్షేత్రస్థాయిలో పరిశీలన, పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక, పర్యాటక ప్రదేశాల్లో సౌకర్యాల కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై కసరత్తు, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. నల్లమల అటవీ ప్రాంతంలోని పర్యాటక ప్రదేశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఎకో టెంపుల్, రివర్ టూరిజం, సముహాల అభివృద్ధి, వసతుల కల్పనపై కసరత్తు ప్రారంభించింది. నల్లమల్ల ప్రాంతాన్ని పర్యాటక హాబ్ గా తీర్చిదిద్దడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలోని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల బృందం జూలై 5, 6న.. నల్లమలలో పర్యటించనుంది. రెండు రోజుల స్టడీ టూర్ లో భాగంగా పర్యాటక అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పన, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

## పాఠశాల రికార్డులను పరిశీలించిన ఎంఈఓ



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మరియు ఎర్రవల్లి మండలాల విద్యాధికారి అశోక్ కుమార్ గురువారం సాయుధ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాల ఎర్రవల్లి విద్యార్థుల యొక్క రికార్డులను తనిఖీ చేశారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అలాగే దుస్తులు. పాఠ్యపుస్తకాలు. మరియు 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పాషా. షేక్షావలి. కాజా. తిమ్మప్ప. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలుషితమవుతున్న వాతావరణన్ని కాపాడాలి : ఎమ్మెల్సీ కుచకుల్లా దామోదర్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కలుషితమవుతున్న వాతావరణాన్ని కాపాడడం మన అందరి బాధ్యత అని ఎమ్మెల్సీ కూచకుల్లా దామోదర్ రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జ్ఞాన వికాస భారతి వారు ప్రారంభించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరము బాధ్యతగా ప్రతి సంవత్సరము మొక్కలను నాటాలని అన్నారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడుటలో జ్ఞాన వికాస భారతి సేవా సంస్థ వారు చక్కనైన కార్యక్ర మాలు చేపడుతున్నారని వారిని అభినందించారు. గతంలో %చీజుూ% కార్యక్రమంలో కూడా జ్ఞాన వికాస భారతి నాగర్ కర్నూల్ లోనూ వంగూరు లోనూ రెండు కేంద్రాలను విజయవంతంగా నడిపించిన విషయము గుర్తు చేశారు. అందులో చదివిన అప్పటి చిన్నారులు డాక్టర్లు ఇంజనీర్లు ఉపాధ్యాయులు మరియు దేశ రక్షణలో మిల్ట్రీలో కూడా చేరిన విషయం గుర్తు చేయగా సంస్థ సేవా నిరతీ ని అభినందిస్తూ ప్రధాన కార్యదర్శి సుధారాణి ని శాలువాతో సత్కరించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా తమ పిల్లల పుట్టినరోజు, మ్యారేజ్ డేలు, తల్లిదండ్రుల వర్ధంతిలు పురస్కరించుకొని ఏదో ఒక విధంగా ప్రతి సంవత్సరం మొక్కలు విరివిగా నాటుతున్నామని స్థానిక స్మశాన వాటికలో గతంలో నాటిన మొక్కలు నేడు వృ క్షాలుగా ఎదిగి అక్కడ నీడను ఇచ్చి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాయని తెలిపారు. స్థానిక జడ్పీ గ్రౌండ్లో వాకింగ్ ట్రాక్ అనుసంధానంగా జ్ఞాన వికాస భారతి సేవా విభాగం వారు మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కావలి శీను మరియు నిజాం, కొండూరి భాస్కర్, బాదం నరేందర్, జ్ఞాన వికాస భారతీ సేవా విభాగం నుండి ప్రగతిజ్యోతి నాగ ప్రసాద్, సుల్తాన్, మన్యం చారి, వెంకటేష్ సాంస్కృతిక విభాగం నుండి జంగయ్య సంజీవ గౌడ్ బాలస్వామి సునందనాచారి %=% రమాదేవి అమరేశ్వర్ రావ్ జగన్మోహన్రావు బీరయ్య చిన్నయ్య క్రీడావి భాగం నుండి %జూవ్% మల్లేష్ పచ్చిపాల సుబ్బయ్య కరాటే మాస్టర్ రవీందర్ చిన్నారులు,వాకింగ్ వండర్స్ మురళి లక్ష్మీనారాయణ తదితర సభ్యులు పాల్గొన్నారు. సంస్థ సభ్యులందరూ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ని జ్ఞాన వికాస భారతి రజితోత్సవ జ్ఞాపికతో సత్కరించారు.

# ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో తహశీల్దార్లు వేగం పెంచాలి

### - లంచాలు తీసుకోవడం వంటి దుశ్చర్యలకు దూరంగా ఉండాలి - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ధరణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించటంలో తహశీల్దార్లు వేగం పెంచాలని రోజుకు కనీసం 15 దరఖాస్తులు పరిష్కరించి దస్త్రాలు తనకు పంపించాలని ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి కలెక్టర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించిన అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో తహశీల్దార్లు, ఆర్డీఓ తో ధరణి దరఖాస్తుల పరిష్కారం పై వెబ్ ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది లంచాలు తీసుకోవడం వంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని ఇలాంటివి తన దృష్టికి వస్తె కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారులు వరుసగా ఏ.డి బి. దాడుల్లో పట్టుబడటం పై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలో ఏ ఒక్క అధికారి లంచం తీసుకోవడం లేదా ప్రజలను ఇబ్బంది పెట్టడం వంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. దానివల్ల లంచం తీసుకునే ఉద్యోగి జైలు కు వెళ్ళడమే కాకుండా వారి కుటుంబం వీధిన పడుతుందన్నారు. ధరణి దరఖాస్తులు పరిష్కరించటంలో వేగం పెంచాలని పెండింగ్ మ్యూటేశన్, సక్సేశన్, పాస్ బుక్ లో కరెక్షన్, కోర్టు కేసు సమాచారం వంటి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు వెబ్ ఎక్స్ మీటింగ్ లో పాల్గొన్నారు.

# 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ





**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో 33 బై 11 కేవీ సబ్ స్టేషన్ ను గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ స్టేషన్ ను రూపాయలు 1,33 కోట్లు నిధులతో ప్రారంభించడం జరిగిందని అన్నారు. రైతులకు ప్రజలకు ఇబ్బందులు కలవకుండా నాణ్యమైన విద్యుత్తును అందించాలని విద్యుత్ అధికారులతో అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండె నిర్మల విజేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్, విద్యుత్ శాఖ డీఈ శ్రీధర్ శెట్టి, ఏడీ చంద్రశేఖర్, ఏఈ జానకి రామ్ నాయక్, సివిల్ ఏ ఈఈ శ్రీనివాస్, లైన్ ఇన్ స్పెక్టర్ రాజు, లైన్ మేన్ లు శేఖర్ ,శ్రీను, జే ఎల్ ఎమ్ లు కరంచంద్, చందూలాల్, బలరాం నాయక్, వెంకటయ్య, కళ్యాణ్, ఆయూబ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాలరాం గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ జెల్ల కృష్ణయ్య గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గోరటి శివ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్యగౌడ్, కేశమోని శంకర్ గౌడ్, జెసిబి వెంకటయ్య గౌడ్, గుండె శివగౌడ్, కొండల్ గౌడ్, సందీప్ రెడ్డి, ప్రశాంత నాయక్, జైపాల్, ఆరేళ్ల పర్వతాలు గౌడ్, వెంకట్ రెడ్డి, ఏలే సుదర్శన్, కుకుడాల శీనువాసులు, పల్చ వెంకటయ్య గౌడ్, విద్యుత్ శాఖ సిబ్బంది మహేష్, శ్రీశైలం, కాటమయ్యగౌడు, రామోహన్, దయాకర్, గణేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఘాట్ రోడ్డు నిర్మాణానికి స్థలం పరిశీలన : ఎంఎల్ఏ



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల పరిధి లోని అమ్మపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం దగ్గర గుట్ట పై వేయనున్న ఘాట్ రోడ్ నిర్మాణం రహదారి పనులకు సంబంధించి అధికారులతో దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డి చర్చించి, లింక్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన దయాగ్రమ్స్ పరిశీలించి, క్షేత్రస్థాయిలో పర్యటించి, రోడ్డు నిర్మాణం పై అధికారులకు దిశ నిర్దేశం ఎమ్మెల్యే చేయడం జరిగింది ఎమ్మెల్యే వెంట.తహ సిల్దార్ సి. కృష్ణయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అరవింద్ కుమార్ రెడ్డి అప్పంపల్లి విండో చైర్మన్ సురేందర్ రెడ్డి శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. మాజీ కోఆప్షన్ సభ్యులు మహమూద్ దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి. గంజి బాలరాజ్ .దామోదర్. ప్రతాప్. జయరాజ్. తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :

హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757